18 సూర్య
వ వసంతంలోకి ...
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 24 సెప్టెంబర్ 2024 పేజీలు : 9

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 23) : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యుల పనితీరు, వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు హాజరుకానీ డాక్టర్ల వివరాలు తెలుసుకుని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉంది




### – రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు 2024- 25 బడ్జెట్‌లో మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందని వివరించారు. నార్సింగి మున్సిపాలిటీ పరిదిలోని ఖానాపూర్‌లో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఖానాపూర్ డ్వాక్రా బిల్డింగ్‌లో రూ.3 లక్షలతో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే పర్యావరణ హిత విస్తరాకుల తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇందిర మహిళ శక్తి పథకాన్ని రూపకల్పన చేసినట్లు వివరించారు. ఈ పథకం ద్వారా 63 లక్షల మందికి లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తూ నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందని తెలిపారు. మహిళలు స్వతహాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ, నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ విజయబాబు, కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, మెప్మా పీడీ మల్లేశ్వరి, కౌన్సిలర్లు విజేత, అమరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు, లక్ష్మి ప్రవలిక కిరణ్, బొల్లి యాదమ్మ, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): జిల్లాలో ప్రజావాణి ద్వార వచ్చే దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్‌డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలో హెచ్ఐవీపై అవగాహన



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): తాండూరు మండలం జినుగుర్తి తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవీ/ ఎయిడ్స్, ఎస్‌టిఐ/ఎస్‌టిడిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటిసి కౌన్సిలర్ పర్వతాలు మాట్లాడుతూ... హెచ్ఐవీ/ఎయిడ్స్ ఏ విధంగా సోకుతుందనే దానిపై వివరించారు. 1097 ఏఆర్టి, టిబి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మేనేజర్ కృష్ణవేణి, ఓఆర్‌డబ్ల్యుఎస్ ప్రకాష్, ఓఆర్‌డబ్ల్యు అనంతప్ప తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన మాజీ మంత్రి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

▶▶ పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు ▶▶ ఉదయం నుండి సాయంత్రం వరకు కిక్కిరిసిన పట్నం నివాసం



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): మాజీ మంత్రి ప్రస్తుత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి. హైద్రాబాద్ నగరంలోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లో గలా ఆయన నివాసంలో ఈ జన్మదిన వేడుకలను ధూమ్ ధామ్ గా నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు ఈ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తాండూరు పట్టణం తోపాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్, చేవెళ్ల, రంగారెడ్డి, మేడ్చెల్, తదితర ప్రాంతాల నుంచి పార్టీ నేతలు,కార్యకర్తలు ఈ వేడుకలకు హాజరయ్యారు. మహేందర్ రెడ్డి నివాసం ఉదయం నుంచి రాత్రి వరకు కిక్కిర్శిపోయింది. ఈ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దూతలను పంపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు జిల్లాలోని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కే.యాదయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నారాయణ రావు,హర్షవర్ధన్ రెడ్డి,హనుమంతు రెడ్డి, మైపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రమేష్ మహరాజ్ తోపాటు తాండూరు ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు పెద్ద ఎత్తున హాజరై మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మహేందర్ రెడ్డి సతీమణి సునీత రెడ్డి కూడా పాల్గొని పలువురు ప్రముఖులను ఆహ్వానించి పలకరించారు. మహేందర్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి బర్త్ డే విషెస్ తెలిపారు. ఎప్పటి మాదిరిగానే వేడుకలకు విచ్చేసిన వారికి హైద్రాబాద్ నగర సమీపంలోని శంకర్ పల్లి ప్రాంతంలోని ఒక రిసార్ట్ లో భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పట్నం మహేందర్ రెడ్డి బర్త్ డే కి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నేతలు, ప్రజా ప్రతినిధులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తన బర్త్ డే కి విచ్చేసిన వారికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాచారంకు దక్కేనా ?

**- రైసులో ముగ్గురు, తీవ్రమైన పోటీ - ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడు గజ్జి రామకృష్ణ యాదవ్ - ఎమ్మెల్యే రంగారెడ్డికి బలపరీక్ష**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23): ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు తీవ్రమైన పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 9 నెలలు కావస్తున్న నేటికీ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ భర్తీ చేయలేదు. గత మూడు రోజుల క్రితం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అతిపెద్ద మార్కెట్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరుడు , ఎమ్మెల్యేకు విశ్వాస నీయత యువకుడు చిలుకం మధుసూదన్ రెడ్డిని చైర్మన్, మార్కెట్ కమిటీ సులభంగా ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఎమ్మెల్యేకు బలపరీక్ష: ఎమ్మెల్యే రంగారెడ్డికి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఎంపిక చేయడంలో ఆయనకు యాచారం, ఇబ్రహీంపట్నం, మంచాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పరీక్ష పెట్టారు. మార్కెట్ చైర్మన్ గా గురునాథరెడ్డిని ఇప్పటివరకు ఎవరు పోటీలేరని తెలుస్తుంది.
మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు తీవ్రమైన పోటీ నెలకొంది.
గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం, మంచాల, చైర్మన్ వైస్ చైర్మన్ గా ఆ మండలాలకి దక్కింది. కానీ మార్కెట్ కమిటీ విషయంలో యాచారం పార్టీ కార్యకర్తలకు ,నాయకులకు అన్యాయమే జరుగుతుంది. వైస్ చైర్మన్ గా వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ పేరును కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు, ఎమ్మెల్యేకు సన్నిహితుడు, ఎమ్మెల్యే గెలుపు కోసం బలంగా కృషి చేసిన వ్యక్తి, వైస్ ఎంపీపీ గా ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసిన వ్యక్తి, పార్టీ కార్యకర్తలను, నాయకులను కలుపుకొని పోయే గుణము ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఎమ్మెల్యే రంగారెడ్డికి చెప్పినట్లు తెలిసింది. ఎమ్మెల్యే గజ్జి రామకృష్ణ యాదవ్ పై సానుకూలంగా స్పందించినట్ల తెలిసింది. ఏదేమైనా రాజకీయంగా సేవ చేసే అవకాశం యాచారం మండలానికి వైస్ చైర్మన్ గ అవకాశం ఇవ్వాలని పలువురు నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరుతున్నారు. ఎమ్మెల్యే విశ్వాసం మేరకు పార్టీ నాయకులు ఉన్నట్లు తెలిసింది.

# వెల్జాల్లో ఘనంగా పోషణ మాసం వారోత్సవాలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : మండల పరిదిలోని వెల్జాల్ సెక్టార్, వేల్జల్ (3) అంగన్వాడి కేంద్రంలో పోషకార వారోత్సవాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఒ శాంతిరేఖ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా శాంతి రేఖ మాట్లాడుతూ పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు, చదువు కూడా నేర్పిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,లో పౌష్టికాహారంలో లభించే కూరగాయలు, ఆకుకూరలు ప్రదర్శించారు. అనంతరం వాటి గురించి వివరించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, కిషోర్ బాలికలు, సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ రఘు, సూపర్వైజర్ తిరుమల, డాక్టర్ సైదమ్మ, హెచ్ఈఓ ఆంజనేయులు, సెక్రెటరీ ఎం. శరత్, అంగన్వాడీ టీచర్లు నస్రీన్ బేగం, వసంతలక్ష్మి, భూషణమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు, తదవితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టిన బిజెపి కార్యకర్తలు

**జగన్మోహన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**





కేశంపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టి, చెప్పులతో కొట్టి కాళ్లతో తన్నిన కేశంపేట్ మండల బిజేపి కార్యకర్తలు. మండల అధ్యక్షులు రొల్లు రఘురాంలు గౌడ్ మాట్లాడుతూ... పరమ పవిత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూను అపవిత్రం చేసి అందులో ఆవు కొవ్వు మరియు పంది కొవ్వు ను కలిపి దేశ విదేశాల నుంచి మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తుల ను నిలువునా మోసం చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఖటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా టీటీడి బోర్డు లో ఉన్న అన్యమతస్తులను తొలగించి హిందూ ధార్మిక సంస్థలకు అప్పచెప్పలని కేశంపెట్ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.తదనంతరం కేశంపేట్ మండల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జగన్మోహన్ రెడ్డి కుక్క చావు చస్తావు, జగన్మోహన్ రెడ్డి, డౌన్ ..డౌన్.. అంటూ.. మీ నాన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి తిరుపతి ఏడుకొండల ను అవమానపరిస్తే పావురాల గుట్టలో కనుమరుగు అయ్యాడు అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మోటే శ్రీనివాస్ గారు, రొయ్యల శేఖర్ గారు, తట్టెపల్లి నరసింహ,బండ వెంకటేష్,బుసామోని క్రిష్ణయ్య, యువ మోర్చ అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, శివా చారి, పిప్పళ్ళ నరేందర్, ఆనెమోని బిక్షపతి,ఆకుల గోపాల్,అనెమోనీ పారేశ, పోచమోని నవీన్, నీల రమేష్,ఎలుగాని యాదగిరి గౌడ్, వంకడావత్ రాజు,దిద్దెలపోచయ్య, జెట్టూరి జైపాల్ రెడ్డి,దాసరి యాదయ్య, సాటు శ్రీకాంత్, శాపురం శ్రీకాంత్, ప్రశాంత్ యాదవ్, సాయి,రాములు, కందూరు యాదగిరి గౌడ్, కార్తీక్,మద్దూరు క్రాంతి, రొయ్యల శ్రీకాంత్, కాశోజు దశరథ, బైరమోనీ మల్లేష్, గోగికార్ నర్సింగ్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించాలి

**దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడామోని శ్రీశైలం**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : తలకొండపల్లి మండల అబివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వార ప్రత్యేక నిధులు మంజూరు చేయించి మండల అబివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి దామోదర రాజనర్సింహానీ పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం కోరారు. సోమవారం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం పలు అభివృద్ధి కార్యక్రమల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా సానుకూలంగా స్పందించినట్లు శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, అంబటి బిక్షపతి, రాజమోని శంకర్, పద్మ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 23): కందుకూరు మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంకకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు మండల నాయకులు సామ సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ జీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మద్యం దుఖానాలకు అతి సమీపంలో ఉన్నాయని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, ఆర్టికల్ 21' ఏ' విద్యా హక్కులకు వ్యతిరేకమని ఉచిత నిర్భంద విద్యహక్కు చట్టం 2009 లోని విద్యార్థులకు స్వేచ్ఛాయుత వాతావరణం విద్యను అందించాలనే నిబంధనకు విరుద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ విద్యా చట్టం 1982 విర్దుద్ధంగా విద్యార్థుల పరిశుభ్రత, ఆరోగ్యకరమైనా వాతావరణంలో ఉండాలనే నిబంధనలు అతిక్రమించారని అన్నారు. ఇది వరకు మండల విద్యా అధికారికి ఫిర్యాదుల అందజేసిన చర్యలు తీసుకోలేనది కలెక్టర్‌కు వివరించినట్లు వారు తెలిపారు. నిబంధన లకు విర్దుంగా నడుస్తున్న చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**మొదటిపేజీ తరువాయి...** ఆసుపత్రిలో ఎంతమంది వైద్యులు ఉన్నారు.... రెగ్యులర్‌గా విధులకు ఎందుకు హాజరుకాని వైద్యుల వివరాలను అక్కడ ఉన్న వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. మాత్రల గదిని తనిఖీ చేసి ఏఏ మాత్రలు ఉన్నాయని పరిశీలించారు. రాత్రివేళల్లో విధులు నిర్వహించే వైద్యులు అందుబాటులో ఉండడం లేదని తమ దృష్టికి వచ్చిందని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. ఇటీవల ఆసుపత్రికి ఓ వ్యక్తి రాత్రివేళల్లో సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారని, స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాత్రివేళల్లో తప్పనిసరిగా వైద్యులు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ఇబ్బందులకు గురిచేయొద్దని, వారి పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించినప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులపై, వైద్యులపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఆయన వెంట వైద్యులు శ్రీనివాస్, సిబ్బంది, నాయకులు ఉన్నారు.

# స్వచ్ఛత హి సేవలో సాంస్కృతిక, హెల్త్ క్యాంపులు,పారిశుద్ధ్యం, అవగాహన



కేశంపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా గ్రామాలలో ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాలు పారిశుద్ధ్యం ,ఇంటింటికి అవగాహన సదస్సు నిర్వహిస్తూనే కొత్తపేట మరియు కొండారెడ్డిపల్లి సబ్ సెంటర్ ల పరిధిలోని గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్స్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి స్క్రీనింగ్ చేయడం జరిగినది. దీనిలో భాగంగా కొత్తపేటలో 46 మరియు కొండారెడ్డిపల్లి లో 40 పరీక్షలు నిర్వహించి వారి కి అవసరమైన మెడిసిన్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మండల మెడికల్ ఆఫీసర్ నికిత ఎంపీ ఓ కిష్టయ్య మరియు మెడికల్ సిబ్బంది ఉపేందర్ రెడ్డి ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది అని ఎంపీడీఓ తెలిపారు.

# తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ విలీనం



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 23): హర్షగూడ గ్రామాన్ని తుక్కుగూడ మున్సిపాలిటీలో కలిసినందుకు రికార్డులన్నిటిని మున్సిపల్ చైర్ పర్సన్ కాంటేకార్ మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రాం అప్పగించడం జరిగిందని ఎంపీడీవో శైలజ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పరిమళ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి పంచాయితీ కార్యదర్శి గ్రామ పెద్దలు, పా రిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో దాగి ఉన్న ప్రతిభ ను గుర్తించేందుకు ఈ నెల 27న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

## ★ జిల్లా యువజన క్రీడల అధికారి జి.వి.గోపాల్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 23): యువతలో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం యువజన సంబురాలకు శ్రీకారం చుట్టింది..జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఈనెల 27న, శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి జి.వి గోపాల్ రావు సోమవారం ఓ ప్రకటనలోతెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ఈ ఉత్సవాల్లోఉత్సాహవంతులైన యువతీ, యువకులుపాల్గొనవచ్చని తెలిపారు. 15 నుంచి 29సంవత్సరాల లోపు ఉన్న వారు పోటీల్లోపాల్గొనటానికి అర్హులన్నారు. ఈ నెల 26వ,తేదీ లోగా కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఎస్-8 జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయంలో వ్యక్తి గతంగా లేదా ఛీడటౌఝ్చఛీఛిజ్ఞిజూఃజఝ్చజీజూ.ఛౌఝ మెయిల్ ద్వారా లేదా ఫో.నం.766099518 వాట్సాప్ నంబర్లో వివరాలతో కూడిన పేర్లను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జానపద నృత్యం,చిత్రలేఖనం, కవిత్వం, హస్తకళ, వ్యవసాయ ఉత్పత్తులు, ఉపన్యాస పోటీలనునిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఔత్సాహిక యువత క్రీడల్లో రాణించాలన్నదే పోటీల లక్ష్యమన్నారు. తద్వారా ఉన్నతంగా ఎదుగుతారన్నారు. ఈ క్రీడలలోప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలను వచ్చే ఏడాది జనవరి 12 నుంచి 16 వరకు జాతీయ స్థాయిలో జరిగే వేడుకలకు పంపిస్తారని జిల్లా యువజన క్రీడల అధికారి జి.వి.గోపాల్ రావు పేర్కొన్నారు.

# ఐ.టి.ఐ లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

## ★ పి. శంకరయ్య...ఐ.టి.ఐ.ల జిల్లా కన్వీనర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో 2023 - 2024 విద్య సంవత్సరానికి సంబందించి మిగిలి ఉన్న సీట్ల భర్తీకి పదవ తరగతి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు జ్టీజ్ఞీఝ్బజ్ఞ్చ ఝ్చ.జౌఠి.జ్ఞీ వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఐ.టి.ఐ ల మేడ్చల్ జిల్లా కన్వీనర్, అల్వాల్ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు. ఐదవ విడత దరఖాస్తులు చేసుకోటానికి ఈ నెల 23 నుంచి 28 ఉదయ 11 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. అలాగే, మిగిలి ఉన్న సీట్లకు ఈ నెల 25 నుండి 28 ఉదయం గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్ తో హాజరైన వారు వెంటనే జాయిన్ కూడా కావచ్చని పి. శంకరయ్య వివరించారు.

# గ్యాస్ సబ్సిడి గుర్తింపు పత్రాలు పంపిణీ



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23): కొడంగల్ మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడి గుర్తింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, ఉప్పరి తుల్జప్ప, శ్యామ్‌ప్రసాద్, ఉప్పరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఎంతో అవసరం

## ★ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

## ★ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం





మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః స్వచ్ఛత పై ప్రతీ ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి స్వచ్ఛ ప్రతిజ్ఞ, స్వచ్ఛ ర్యాలీ, మానవహారం, ఇంటింటికి స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్,ఉపాధ్యాయులు కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## ★ తాండూరు కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు భీంశెట్టి అనిల్ కుమార్



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః మండలం పరిధిలోని చెన్నారం గ్రామనికి చెందిన పానదుల చంద్రప్ప నారోగ్యంతో మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తాండూరు కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం భీంశెట్టి అనిల్ కుమార్ ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని చేన్నారం మాజీ సర్పంచ్ సాయిలు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య, లక్ష్మప్ప, చంద్రప్ప తదితరులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

# 'స్వచ్ఛత హీ సేవ' పై అవగాహన అవసరం

## మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23): స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం అమలు తీరుపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ భరత్‌కుమార్‌తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అదే విధంగా తడి, పొడి చెత్తను వేర్వేరు చెత్త బుట్టల్లో వేసి కంపోస్టు తయారు చేసే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలి

## ★ దళిత హక్కుల పోరాట సమితి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సహదేవ్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఎస్సీ ఇండస్ట్రియల్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని అన్నారు. దళితులపై దౌర్జన్యాలు మరియు అంటరానితనాన్ని తక్షణమే నిర్మూలించాలని దళితులకు విద్య హక్కు భూమి హక్కు మరియు ఉపాధి అవకాశాలు కలిగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆవాస యోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, దర్శనం యాదగిరి, నర్సింగ్ రావు, జన్ను రాములు, ఎల్లయ్య, బి. యాదగిరి, సిహెచ్. విజయ్ కుమార్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్ఐ ఖాజా పాషాని సన్మానించిన మైనార్టీ నాయకులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)ః ఇటీవలే ఎస్.ఐ శిక్షణ పూర్తి చేసుకొని వికారాబాద్ కేంద్రంలోని తన స్వస్థలానికి విచ్చేసిన నూతన ఎస్.ఐ ఖాజా పాషాని మైనార్టీ నాయకులు సన్మానించారు. బలమైన సంకల్పం ఉంటే అనుకున్న లక్ష్యం సాధించడం పెద్ద కష్టమేమి కాదని నిరూపించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎస్.ఐ ఖాజా పాషాని మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్ షకీల్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా, మైనార్టీ యూత్ జహంగీర్, షఫీ సిద్ధిక్, సద్దాం, రజాక్ తదితరులు ఉన్నారు.

# కాలనీ సమస్యలపై సర్కిల్-19 డీఎంసీని కలిసిన మధురానగర్ నేతలు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీఎంసీ హామీ

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి నేతలు జీహెచ్ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాను సోమవారం కలిసారు. ఈ సందర్భంగా వారు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఆమెతో చర్చించారు. ముఖ్యంగా కాలనీలో పారిశుధ్య సమస్య నెలకొందని, డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై పారుతోందని, ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతోందని డీఎంసీకి వివరించారు. దీనికి ఆమె స్పందిస్తూ త్వరలోనే తాను స్వయంగా కాలనీని సందర్శిస్తానని, తప్పకుండా సమస్యలు పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఎంసీ జకియా సుల్తానాను కలిసిన వారిలో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, బీ,ఈ బ్లాకుల ఆర్గనైజింగ్ సెక్రటరీలు, డీ బ్లాకు మెంబరు తదితరులున్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎమ్ఎల్ఏను కలసిన అంబేడ్కర్ నగర్ నివాసులు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, వెంకటాపురం డివిజన్ పరిధి అంబెడ్కర్ నగర్ కాలనీ వాసులు కాలనీ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్ ఎల్ ఎ., ను కలిశారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం లో కలసి కాలనీ లో నెలకొన్న సమస్యలు వీధి దీపాలు , మురుగునిటీ పారుదల, మంచినీటి సరఫరా లో భాగంగా కనెక్షన్ లు వంటి మౌలిక వసతులు లేక కాలనీ వాసులు ఇబ్బందుకను ఎదురుకుంటున్నారని ఆయనకు వివరించారు. సమస్యలను విన్న ఎమ్ ఎల్. ఎ. మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడివెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, తగిన ఒరేషిపాదనలు రూపొందించి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సినీయర్ బి. ఆర్. ఎస్. నాయకులు, సురేష్ సోను, శ్రీధర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సురక్షితమైన నీటిని అందించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 23) ః ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మిషన్ భగీరథ సిబ్బందికి శిక్షణ తరగతులను ఎమ్మెల్యే కాలె యాదయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మిషన్ భగీరథ సిబ్బంది శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నీటిని ఎలా విడుదల చేయాలి పంపులు ఎలా ఉపయోగించాలో తెలిసినప్పటికి సాంకేతిక పరంగా మారిన టెక్నాలజీకి అనుకూలంగా ముందుకెళ్లాలన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బేగరి రాములు, డైరెక్టర్లు మల్లేష్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, శ్రీనివాస్, ఎంపీడీవో హిమాబింధు, రూరల్ వాటర్ సప్లై ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ రాజేశ్వర్, డీఈ హరిక, డివిజన్ ఏఈలు గీత, స్రవంతి, చంద్రమోహన్, గంగా, గ్రామ మంచినీటి సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలి

## ★కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 23): గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న తనకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి కోరారు. సోమవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ...కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామ శాఖ అధ్యక్షునిగా, మహేశ్వరం నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్,గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా బాధ్యతలు చేపట్టానని, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేసానన్నారు. గ్రామంలో రక్తదాన శిభారాలతో యువకులు స్వచ్ఛందగా రక్తదానం చేసే విధంగా చైతన్యం నింపామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అవమానాలు ఎదురైనా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ అభివృద్ధికై కృషి చేసినట్లు ఆయన తెలిపారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ ఎస్టీకి రిజర్వు కావడంతో వైస్ చైర్మన్ అవకాశం కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, సీనియర్ నాయకులను కోరినట్లు పేర్కొన్నారు. ఇట్టి పదవి తనకు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి, రైతులందరికి అందుబాటులో వారి అభివృద్ధికై కృషి చేస్తానని శ్రీకాంత్‌రెడ్డి ఈసందర్భంగా తెలిపారు.

# పర్యావరణ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం

## – బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : పరిశుభ్రత, పర్యావరణ స్థిరత్వానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కొత్వాల్‌గూడలో స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా థీమ్‌తో డంపింగ్ యార్డులో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మొక్కలను నాటారు. కిస్మత్‌పూర్ బ్రిడ్జి క్లీనింగ్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిటీ స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా వృక్షసంపద పెంపుకు ప్రభుత్వం చొరవ చూపుతున్నట్లు వివరి చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, పర్యావరణ ఇంజనీర్ శ్రావణ్, శాని టరీ జవాన్లు సురేష్, జగన్, యాదగిరి, రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

## ★మిషన్ భగీరథ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 23): మిషన్ భగీరథ పథకంగా ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన, సుర క్షితమైన త్రాగునీరు అందించాలని డీఈ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గ్రామ మంచినీటీ సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం కందుకూరు మండల పరిషత్ సమీవేశ మందిరంలో డీఈ, ఎంపీడీవో సరిత, ఏఈలు పాల్గొన్నారు. శిక్షణ తరగతులలో భాగంగా చేతి పంపులు, మోటర్ల నిర్వహణ, పైపులైన్ల లీకే జి, త్రాగునీరు నిర్వణపై పలు సూచనలు చేశారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందే విధంగా, గ్రామాలలో ట్యాంకులను శుభ్రంగా ఉంచాలన్నారు. పైపు లైన్ లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏఈ శారద, ఏఈఈ కార్తిక్ పాల్గొన్నారు.

## స్వచ్ఛతా ఈ సేవ కార్యక్రమంలో పై విద్యార్థులకు అవగాహన



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్–23) : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులోని కల్వంచలో ఈ నెల 17 నుంచి ప్రారంభమైన స్వచ్ఛతా ఈ సేవ 2024 కార్యక్రమం పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరుచేసి మున్సిఫల్ వాహనాలకు తరలించుట వంటి వాటి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ, మానవహారం చేయించారు. అనంతరం విద్యార్థులతో శ్రమధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాల్లో వేయాలన్నారు. రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలను పారబోయరాదన్నారు. ఎక్కడ పడిగే అక్కడ చెత్తను వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని సూచించారు. పెద్దఅంబర్‌పేటను ఆదర్శ మున్సిపాలిటీగీ తీర్చిదిద్దేందుకు ప్రజలందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు రాజేందర్, సామ దీపికా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : శ్రీ బాల గణేష్ యూత్ అసోసియేషన్ లడ్డు వేలంపాటలో ఎం.శ్రీనివాస్ రూ.26 వేలకు లడ్డును దక్కించుకున్నారు. అంతేకాకుండా బాలయ్య రూ.15 వేలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోనె నరేందర్, ఎస్.సురేష్, గోనె నవీన్, శ్రీధర్, శ్రావణ్, పండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ-2024



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 23)ః మణికొండ మున్సిపల్ లోని స్వచ్ఛతహిసేవ 2024లో భాగంగా మున్సిపల్‌లోని 19వ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులచే స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణారెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయులు, ఈఈ సంపత్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వీరాశివకుమార స్వామి ఆశీస్సులు పొందిన గణేష్ చారీ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23 ) : జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మాతా పూజ్య మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరా శివకుమార స్వాముల ఆశీర్వాదాన్ని సాయికృపా జ్యువెలర్స్ యజమాని గణేష్‌చారీ పొందారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామిజీని కలిసి ఆశీర్వాధం పొందినట్లు తెలిపారు. బ్రహ్మంగారి మఠం కంది పల్లెల్లో అత్యంత పూజ్యనీయమైనటువంటి స్వామి వారిని కలువడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. స్వామి వారి ఆశీర్వాదం దొరకడం ఎన్నో జన్మల ఫలితం అని ఆయన పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో తిరుపతి చారీ, శివచారీ, వేణుగోపాలచారీ లు పాల్గోన్నారు,

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23 ) : మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని యాదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో మహాలక్ష్మి పథకం ద్వారా 500రూపాయలకు గ్యాస్ సిలిండర్‌బాండ్‌ను మహిళలకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అభివృద్ధి చేందాడానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మాదవరెడ్డి, పంచాయితి కార్యదర్శి అశోక్ కుమార్ వెంకటేష్, రాజు, నర్సింహులు, రాంచెంద్రయ్య, మహిళలు పాల్గోన్నారు.

## తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి జడ్పీటీసి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : మండల పరిదిలోని గడ్డమిాద తండ గ్రామపంచాయతీ గార్య తండాలో తుల్జా భవాని గుడి నిర్మాణం చేపట్టడం జరుగుంతుంది. ఆలయ నిర్మాణా సహకారం కొరకు తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ వెంకటేష్ ను హైదరాబాద్‌లోని తన స్వంత గృహంలో సోమవారం కలవగా వెంటనే స్పందించిన ఆయన ఆలయ నిర్మానానికి తన వంతు సహకారంగా 50 బస్తాల సిమెంటు, 2టిప్పర్ల ఇసుక, ఒక ట్రిప్పు ఇటుక ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గడ్డమీదితాండా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఈశ్వర్‌నాయకులు, వార్డు సభ్యులు రమేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమిాద తండా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు రమేష్ నాయక్, శంకర్ నాయక్, శ్రీరామ్ నాయక్, గ్రామ నాయకులు భీమ్లాల్ నాయక్, శీను నాయక్, ఆనంద్, గోపి నాయక్, గోపాల్ , పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులోని ప్రజావాణికి వివిధ సమస్యలపై 19 దరఖాస్తులు

★ సబ్ కలెక్టర్ కు సమస్యలు విన్నవించిన పలువురు



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః తాండూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై పలువురు పిర్యాదు లు చేశారు. సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు ఈ పిర్యాదులు అందజేశారు.వివిధ సమస్యలపై 19 మంది పిర్యాదులు చేశారు. పలువురి నుండి సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఎంతో ఓపికతో పిర్యాదులను స్వికరించించి వారివారి సమస్య లను తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమస్య లను పరిస్కారం చేసుకోవాలి అని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు.

## ఓటరు నమోదు, తప్పుల సవరణపై తహసీల్దార్ సమావేశం



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23): ఓటరు నమోదు, తప్పుల సవరణపై కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు, చనిపోయినా, శాశ్వతముగా గ్రామం వదిలి వెళ్లిపోయిన వారిని గుర్తించి తొలగించుటకు, ఓటరుగా నమోదు అయి ఉండి తప్పులు ఉంటే సవరణలు చేసేందుకు అవగాహన కల్పించారు. బీఎల్‌వోలు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే సవరణలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## కబ్జా చెర నుండి వీకర్ సెక్షన్ భూమిని కాపాడాలి

★ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేసిన రాజీవ్ నగర్ కాలనీ వాసులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)ః కబ్జాకు గురైన వీకర్ సెక్షన్ 20 గుంటల భూమిని కాపాడాలని పలువురు రాజీవ్‌నగర్ కాలనీ వాసులు తెలిపారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్వేనెంబర్ 269లో, రాజీవ్ నగర్ కాలనీ కి సంబంధించిన వీకర్ సెక్షన్ పార్క్ భూమి దాదాపు అర ఎకరా(0-20) గుంటల భూమిని మాజీ గ్రంథాలయ ఛైర్మన్ మహమ్మద్ హఫీజ్ ఇల్లీగల్‌గా ఖబ్జా చేసి ఇంటి నిర్మాణం చేశారని తెలిపారు. ఆ భూమిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకొని కాలనీ అవసరాల కొరకు ఉపయోగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్య తీసుకోవాలన్నారు. ఎన్నో సార్లు మున్సిపల్ కమిషనర్, టిపిఓకు విన్న వించిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా చైర్‌పర్సన్ స్పందించి కబ్జా చెర నుండి భూమిని కాపాడాలనికోరారు. వినతి పత్రం అందించిన వారిలో కాలనీ వాసులు సిరాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (120) ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డి మరియు డిప్యూటీ కలెక్టర్ సైదులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కోరారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



## సంగమేశ్వర ఆలయ అభివృద్ధికి సహకరించాలి : మాజీ వైస్ ఎంపీపీ కొండి రాములు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)ః పురాతన చరిత్ర కలిగిన శ్రీ సంగమేశ్వర ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు కృషి చేయాలని గ్రామస్తులు సదానంద రెడ్డి కొండి రాములు తదితరులు తెలిపారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని మదనపల్లి గ్రామ సమీపంలోని సంగమేశ్వర ఆలయ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి గ్రామ ప్రభుత్వం భూమి 218 సర్వే నెంబర్లు 430 ఎకరాల భూమి ఉంది, ఆ భూమిలో 50 ఎకరాల వరకు సంగమేశ్వర ఆలయంకు కేటాయించినట్లు మ్యాపులో ఉందని తెలిపారు. 2005లో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్వే నెంబర్లలో పలువురు రైతులకు 110 ఎకరాల భూమిని కేటాయించి పట్టాలు ఇచ్చిందన్నారు. పట్టాదారులకు పాస్ పుస్తకాలు ఇచ్చారు, కానీ హద్దులు చూపించలేదన్నారు. ఈ సంవత్సరం ఆలయ అభివృద్ధికి గ్రామస్తులమందరం కృషి చేస్తున్న తరుణంలో పలువురు రైతులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఆలయం పక్కల ఉన్న కాలు స్థలాలను మా భూములే అంటూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల పురోహి బలంతో ఆలయ అభివృద్ధి చేస్తున్న వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత తాసిల్దార్ కు ఆర్డిఓకు జిల్లా కలెక్టర్కు ఎస్పీలకు సైతం ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. ఆలయం వద్ద ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు. రత మహోత్సవానికి నిర్వహించే దారిని కూడా పలువురు మూసివేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ఉత్సవాలు శివరాత్రి పండుగలు నిర్వహించే సమయంలో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎవరు ఆటంకం కలిగించకుండా సహకరించాలని వారు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్ నర్సింలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు మండల కమిటీ ఎన్నిక

★ అధ్యక్షులుగా కె నర్సింహారెడ్డి ★ ప్రధాన కార్యదర్శిగా ఎం రవీందర్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః బషీరాబాద్ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కె నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం రవీందర్‌ల పూర్తి కమిటీని పూర్తికాలేదు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 నుండి 24 వరకు మండల మహాసభ లో నివేదిక ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ నివేదికలో గత రెండు సంవత్సరాలలో పిఆర్టీయు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి సమస్యలు పోరాటాలు సాధించిన ప్రగతి తదితర అంశాలపై పూర్తిస్థాయిలో నివేదికను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మూడో సారి అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు జిల్లా మరియు రాష్ట్ర నాయకులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పి ఆర్ టి యు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఉపాధ్యాయ సమస్యల పరిష్కార సాధనలో పీఆర్టీయు ఎప్పుడు ముందుంటుందని అన్నారు.

### ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దెముల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్ లోని తన నివాసం లో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు పెద్దేముల్ పాత్రికేయులు, నాయకులు హాజరై శాలువాలు పుష్ప గుచ్చాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముకుంద్ రెడ్డి (సాక్షి ), నర్సిములు (ఆంధ్ర జ్యోతి ), లక్ష్మా రెడ్డి, (ఆంధ్ర ప్రభ ) మరియు పెద్దేముల్ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ గాజీ పూర్ నసీర్ ఉన్నారు.

## లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేత

★ డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం, అనంతసాగర్, గౌరిగడ్డ తండా గ్రామ పంచాయతీల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద గ్రాస్ సిలిండర్ల సబ్సిడీ గుర్తింపు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో వారు మాట్లాడుతూ... రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, అనంతసాగర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, బిసి సెల్ అధ్యక్షుడు మహేష్ కుమార్, జలీల్, తమ్మలి రాంచంద్రయ్య, సిహెచ్ ఆనందం, బి.కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగయ్య, మహిళలు, రైతులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలువురిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-23) : గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన చిలుకా మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సీహెచ్.భాస్కరచారి, డైరెక్టర్లు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (ముఖ్యమంత్రి వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారిని వేరు వేరుగా వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, జైపాల్ రెడ్డి, ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు తెలిపారన్నారు. చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు తనకు ఈ పదవిని అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. గడ్డిఅన్నారం మార్కెట్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దుతానన్నారు. రైతులకు లబ్ధిచేకూరేలా వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి పరుస్తామన్నారు. తన పై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎంపీ చామకిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## సీజనల్ వ్యాదులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జడ్పీటీసి ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23) : ప్రజలు సీజన్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తలకొండపల్లి జడ్పీటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మీషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు కామినేని హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో మాదాయ పల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి. అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని మాదాయ పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్, కామినేని



హాస్పిటల్ ఆధ్వర్యంలో 225 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, బిపి, షుగర్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కోంటున్న వారికి మందులు అందజేసి, వైద్యుల సలహా మెరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి, ఉప సర్పంచ్ జయమ్మ, బయ్య గౌరయ్య, బయ్య తిరుపతయ్య, గుళ్ళ శేఖర్, భూషమోని గెలవలయ్య, ముదిగొండ పెంటయ్య, యాదయ్య, కొత్తూరు శేఖర్, శీలం శీను, భూషమోని చంద్రమౌళి, సత్యం గౌడ్, సుల్తాన్ గౌడ్, ముదిగొండ సాయిలు, కద్తాల రామస్వామి, బుచ్చిబాబు, అఖిల్, తుడుం శ్రీశైలం, ముదిగొండ వినోద్ కుమార్, ముదిగొండ సతీష్, ముదిగొండ శ్రీకాంత్, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండల కేంద్రంలో జోనల్ స్థాయి అండర్ 14, 17 ఖోఖో క్రీడా పోటీలు

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23 ) : క్రీడలలో గెలుపోటములు సహజమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో పీఆర్‌అర్ స్టేడియంలో జోనల్ స్థాయి అండర్ 14, 17 స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఖో ఖో అండర్ 17 బాయ్స్ మొదటి బహుమతి శ్రీ సత్యసాయి చేవెళ్ల. రన్నర్ జన్వాడ. ఖో ఖో అండర్ 17 గర్ల్స్ మొదటి బహుమతి. ఎం జే పీ షాబాద్. రన్నర్ చేవెళ్ల. ఖోఖో అండర్ 14 బాయ్స్. మొదటి బహుమతి జన్వాడ. రన్నర్ చేవెళ్ల. ఖోఖో అండర్ 14 గర్ల్స్. మొదటి బహుమతి. ఎంజేపీ షాబాద్. రన్నర్ మోడల్ స్కూల్ చేవెళ్ల.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ%గ్రామీణ క్రీడా కారులకు ఇలాంటి పోటీలు ఎంతో దోహద పడుతయని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చున్నారు. పట్టుదల. క్రమశిక్షణలు ఉంటేనే విజయాలు వరిస్తాయన్నారు. ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్. నాయకులు చేవెళ్ల స్వామి. జనార్ధన్ రెడ్డి, దండు రాహుల్ గుప్తా, గౌరి. రవీందర్ నాయక్. ఆన్వర్. బండ మహేందర్ రెడ్డి, రాఘవేందర్, ఉపాధ్యాయులు సుశీల, బాలారాజ్, పీటీలు సురేష్. శ్రీనివాస్. రాజేందర్. తదిరులున్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటాలి : మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23) : మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పల్ వార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్థానికులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలందరు మొక్కలను నాటి పర్యావరణంను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యసాములు కావాలని పేర్కొన్నారు.14వ వార్డు ఇంజాపూర్ లోని, ఎస్ ఎస్ పాఠశాల విద్యార్థులతో మొక్కలు నాటించారు.ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పాఠశాలల యాజమాన్యం పాటించాలన్నారు. మొక్కలు నాటడం మున్సిపాలిటీ ప్రజల నైతిక బాధ్యత అని, భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ శ్రీనివాసులు, ఈ ఈ హరీష్, వార్డు అధికారి కృష్ణవేణి,బిల్ కలెక్టర్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడి పోడి చెత్తపై ప్రజలకు అవగాహన...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 23): మణికొండ మున్సిపల్ లోని స్వచ్ఛతహిసేవ 2024లో భాగంగా మున్సిపల్‌లోని 15వ వార్డులో డోర్‌టుడోర్ క్యాంపు నిర్వహించి తడి చెత్త పోడి చెత్త పై మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్ స్థానికులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొమల బెడద తగ్గాలంటే నీరు నిల్వ లేకుండా చూసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బుద్దొలు కావ్య, టిఎంసి లక్ష్మి, ఈ.ఈ. సంపత్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులతో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 23): మణికొండ మున్సిపల్‌లోని కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి ఆద్వర్యంలో 19వ వార్డులో స్థానికులతో కలిసి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కాలనీలోని తడి పొడి చెత్తను వేరు చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. ప్రతి ఒక్కరు తమ తమ భాద్యతను ఖచ్చితంగా పాఠించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ బుద్దొలు శ్రీరాములు, నాయకులు బషీర్, ఏర్పుల కుమార్, శ్రవణ్‌కుమార్, గంగాధర్, ఆరిఫ్, మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంచార్జి సంపత్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేవ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు23): ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శైలజారెడ్డి అన్నారు. సోమవారం స్వచ్ఛ తా హి సేవ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛత గురించి పిల్లలకు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగానే మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ... అందరితో స్వచ్ఛత గురించి ప్రతిజ్ఞ చెపిస్తూ మన ఇల్లు, మన వీధి, మన గ్రామం పరిశుభ్రం గా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ పరిమళ, పంచయతి సెక్రటరీ , సిబ్బంది , స్కూల్ టీచర్స్ మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రెండు పాడి గేదెలు మృతి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 23): డబీల్ గూడ గ్రామానికి చెందిన కర్ణం ప్రభాకర్ అనే వ్యక్తి ప్రతి రోజు పాడి పశువుల సాదుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరి పశువుల గ్రాసం కోసం మేతకు తీసుకెళ్లగా తెగి పడిన కరెంట్ తీగలకు తగిలి రెండు బర్లు విలవిలలాడుతూ చనిపోయాయి ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని సకాలంలో స్పందించి ఉంటే తన పశువులు బతికేవని వాపోయాడు ప్రభుత్వ విద్యుత్ అధికారులైన మహేశ్వరం ఏఈ సంబంధిత లైన్ మెన్ ల నిర్లక్ష్యం వల్ల రెండు పాడి గేదల మృతి చెందాయని బాదితుడు వాపోయారు. పలుమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడం బాధాకరం కరెంటు వైర్లు తెగిపడిన విషయం అధికారులకు తెలుసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేశారు తన రెండు పాడి పశువుల బర్ల చనిపోవడం వల్ల తనకు లక్షా నలభై వేల రూపాయల నష్టం కలిగిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తనను కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలి

## ★ మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ డిమాండ్ ★ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వైశ్య ప్రతినిధులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి మహనీయులు పొట్టి శ్రీరాములు అని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా కొనియాడారు. తెలుగు విశ్వవిద్యాలయానికి నామకరణం చేసిన పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని యోచించడం సరికాదని ఆయన అన్నారు. రాష్ట్ర మహాసభ పిలుపుమేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మద్రాస్ రాష్ట్రంగా కొనసాగుతున్న పాలనలో ఆంధ్ర ప్రజలు తమ ఉనికిని కోల్పోతున్నారని,ఆంధ్రుల ఉనికి కోసం 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దీక్షా ఫలితమే నాటి ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించి తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్పు కోసం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం సరికాదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బతినే నిర్ణయాలను తీసుకోవడం మంచిది కాదని,ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్గం అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు యధావిధిగా కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మేడ్చల్ జిల్లా లోని గ్రామ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు,నాయకులు హాజరై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు,నాయకులు బచ్చు నగేష్, బల్లి శ్రీనివాస్, పార్సీ ప్రకాష్,ఉప్పల శేఖర్,పెద్ది నాగరాజ్, చక్రపాణి, బల్లి శ్రీధర్, పసుపునూరి కేదార్,యాద్గార్పల్లి సంతోష్,జూలకంటి రమేష్, రవీందర్, చిరంజీవి, వాస కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ పార్టీ

## ★ బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గయాజ్



వికారాబాద్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 23)ః ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించకుండా ప్రజల జీవితాలతో చాలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని,బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయటం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గాయాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ తరపున రాష్ట్ర శాఖ పేద ప్రజల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం కోసం మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో కలిపి ఏర్పాటు చేసిన త్రీ మెన్ కమిటీలో భాగంగా సోమవారం గాంధీ ఆసుపత్రినీ సందర్శించేందుకు వెళ్లారు.వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ మరియు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సంజయ్, మాగంటి గోపినాథ్, రాష్ట్రంలో దిగజారుతున్న వైద్య ఆరోగ్య పరిస్థితులు గాంధీ ఆసుపత్రిలో జరుగుతున్న మరణాల విషయంలో అధ్యయనం చేయడానికి ఆసుపత్రి పరిస్థితులను అక్కడ ఉన్న ప్రజల దగ్గరకు తెలుసుకుందాం అని వెళ్లిన వారిని అక్రమంగా అరెస్టు చేయడాని బీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గాయాజ్ ఖండించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న వైద్యంను తెలుసుకునేందుకు వెళ్తే ప్రభుత్వానికి వణుకెందుకన్నారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించకుంటే బీఆర్ఎస్ పార్టీ తరుపున ధర్నాలు చేస్తామన్నారు.ప్రజా ప్రభుత్వము అంటూ ప్రశ్నించేందుకు వెళ్తే అరెస్టులు ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసే ప్రతి అన్యాయాన్ని వెళ్ళికి తీసి ప్రభుత్వ తీరును ఎండ గడుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఇంటిని పోలీసులు గృహ నిర్బంధం చేయడం ఎంతవరకు ఎంతవరకు సమంజసం అన్నారు.

# మందుబాబులకు జరిమానా, ట్రాఫిక్ విధులు



ఘట్కేసర్, మేజర్న్యూస్(సెప్టెంబర్, 23): మద్యం తాగి వాహనాలు నడిపిన మందుబాబులు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఘట్కేసర్ ట్రాఫిక్ పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ పందిరి పరుశురామ్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన శ్వాస నిర్ధారణ పరీక్షల్లో పట్టుబడిన 9 మంది మందుబాబులను రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరు పర్చగా జరిమానాతో పాటుగా రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. దీంతో పలువురిని సోమవారం యంనంపేట్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో ప్లకార్డులు పట్టుకొని నిల్చోని వాహనాల రాకపోకలను నియంత్రించారు.

# పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదు

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23): హైదరాబాద్లోని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదని, ప్రస్తుతం ఉన్న పొట్టిశ్రీరాములు పేరును మార్చాలని చేస్తున్న ప్రయత్నాలు అర్థరహితమని ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్గుప్త, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలేశ్వర్గుప్త, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కే.తిప్పయ్యగుప్త, కోట్రిక విజయలక్ష్మీ తదితరులు అన్నారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రతీక్జైన్కు వారు వినతి పత్రం అందించారు. తెలుగు రాష్ట్రాల్లోని అందరికీ పొట్టి శ్రీరాములు ఆరాధ్యుడేనని, ఆయనను ఒక ప్రాంతానికి చెందిన వారిగా చూడటం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయం పేరు మార్చేందుకు నిర్ణయం తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించి పేరు మార్పు ప్రాతిపదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్, తాండూర్, పరిగి, వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాస్, వినోద్కుమార్, శ్రీనివాస్, ఎస్.రమేశ్కుమార్, సరాఫ్శ్రీనివాస్, రాకేశ్కుమార్, శిరీష పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ★ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు



యాలాల్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 23)ః మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్ నగరంలోని నివాసంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాలాల్ మండల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ పులమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి శేఖర్,జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ముకుందం గౌడ్ బస్వరాజ్ గౌడ్, విజయ్ కుమార్, రవీందర్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,నాయకులు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పట్నం జన్మదిన వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః హైదరాబాద్లో మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి నివాసంలో అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను యాలాల సొసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప ఉపరి వెంకటయ్య ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, గురురాజ్ జోషి, కుర్వ మహిపాల్ ముద్దాయిపేట్ మాజీ సర్పంచ్ యాలాల మండలంకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండల స్థాయి క్విజ్ పోటీలు

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః చౌడాపూర్ మండల పరిధిలోని వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చౌడాపూర్ మండల స్థాయి క్విజ్ పోటీ పరీక్షలలో మండల పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులు,6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.ఈ క్విజ్ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగును. ఈ సమాచారాన్ని దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని యువజన సంఘాల నాయకులు బి. వెంకటేష్,పి.అశోక్,బి. శ్రీను,యాదయ్య, శివ కుమార్, రాము, నసీర్, బాలు, మణికంఠ, కృష్ణయ్య, హనుమంతు, తదితరులు ఈ క్విజ్ పోటీలలో పాల్గొనాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

# గ్రామీణ నీటి సరఫరా పై అవగాహన కార్యక్రమం



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ఉన్న మంచినీటి సరఫరా సహాయకుల ద్వారా తమ సేవలను వినియోగించుకోవాలని గ్రామాలలో అభివృద్ధికై మంచినీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ పనులు,హ్యాండ్ పంపు పనులు,మిషన్ భగీరథ లీకేజీ పనులు పై అవగాహన కల్పించి గ్రామాలలో నీటి సమస్య కొరతలు రాకుండా శిక్షణ శిబిరం మూడు రోజుల పాటు నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తామని పరిగి సబ్ డివిజన్ డి. ఈ సుబ్రహ్మణ్యం తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,ఏ.ఈ అనిల్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శులు రాజిరెడ్డి,మహేష్ రెడ్డి, ఏఈఓ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డూను అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 23): తిరుపతి దేవస్థానంలో లడ్డూను అపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ వికారాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి తలారి శేఖర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహాప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. లడ్డూను అపవిత్రం చేసినవారిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# మానసిక ఒత్తిడి తగ్గించేలా టెలీ మానస్ సేవలు



★ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

★ టెలీ మానస్ టోల్ ఫ్రీ నం...14416

★ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23)ః మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి అండగా నిలిచేందుకుగాను ప్రభుత్వం టెలి మానస్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐఏఎస్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:రఘునాథ స్వామి తో కలిసి టెలీ మానస్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ... మానసిక ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళనలు, ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు వంటి ఇబ్బందులు ఎదురైతే 14416 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే సిబ్బంది కౌన్సెలింగ్ ఇస్తారని ఆమె పేర్కొన్నారు. 24 గంటలపాటు ఈ హెల్ప్‌లైన్ పనిచేస్తుంది.బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశారని తెలిపారు. వారికి బెంగళూరులో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. వీరికి సహాయంగా ఐదుగురు మానసిక వైద్యుల బృందం ఉంటుంది. ఈ కాల్ సెంటర్కుఎర్రగడ్డలోని మానసిక చికిత్స కేంద్రం సాంకేతిక సాయం అందిస్తుందని, మానసిక సమస్యలతో బాధపడేవారికి ప్రాథమికంగా కౌన్సెలింగ్ ఇస్తారని పేర్కొన్నారు. అవసరమైతే మానసిక వైద్యులకు రిఫర్ చేస్తారని, హాస్పిటల్ కు రాకుండా ఏ క్షణమైనా కాల్ చేసి సాయం పొందవచ్చునని పేర్కొన్నారు. అలాగే బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగాఉంచుతారన్నారు. నేటి కాలంలో మానసిక ఉల్లాసానికి గల ప్రాముఖ్యతను ఆమె ఎత్తిచూపారు. వేగవంతమైన ప్రపంచం మరియు మానసిక ఆరోగ్య సేవలను సులభంగా యాక్సెస్ చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సరైన సమయంలో వృత్తిపరమైన మద్దతు, మార్గదర్శకత్వం మరియు జోక్యాన్ని పొందడానికి టెలి మానస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డాక్టర్: మల్లీశ్వరి -ఎన్సీడీ, డాక్టర్: చంద్రకళ -ఎంసిహెచ్, డాక్టర్: గీతా ప్రసాద్ – సీఈఏ,డాక్టర్: సరస్వతి – డిఐవో,అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్: వెంకట్ నరేష్ – ఎన్టీఈపి,డాక్టర్: కౌశిక్ – ఎన్ విబిడిసిపి,మరియు జిల్లా ఎన్‌సీడీ కో–ఆర్డినేటర్ ఉమాపతిరెడ్డి తదితరులు కార్యక్రమంలోపాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)ః కేసుల రాజీ కుదుర్చుకునేందుకు ఈ నెల 28న జిల్లాలోని కోర్ట్ లలో న్యాయ శాఖ ఆద్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే ఈ నెల 28న న్యాయ వ్యవస్థ లోక్ అదాలత్ ద్వారా కల్గించినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవా లన్నారు. జిల్లాలోని అన్నీ కోర్ట్ లలో లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేసి న్యాయ వ్యవస్థ అధికారుల ఆద్వర్యంలో కేసులు రాజీ చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జనావాసాల మధ్య బడా షెడ్డుల నిర్మాణాలు



★మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు

★చర్యలు తీసుకోవాలని కోరుతున్న కాలనీ ప్రజలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 17వ వార్డులో జన వాసాల మధ్య బడా షెడ్డుల నిర్మాణాలు జరుగుతున్నాయి.కాలనీలో షెడ్డులు నిర్మించి, అందులో ప్రమాదకరమైన కెమికల్స్ తో కూడిన ప్లాస్టిక్ గోడౌన్లు ఏర్పాటు చేస్తూ, ప్రజల ప్రాణానికి హాని కలిగిస్తున్నారు. మామూళ్లకు అలవాటు పడిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, తమ వాటా తీసుకొని, షెడ్డుల నిర్మాణం పట్ల చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారంటున్నారు స్థానిక ప్రజలు. గతంలో మున్సిపల్ అనుమతులు లేకుండా అక్కడే కెమికల్స్ తో కూడిన ప్లాస్టిక్ సంచులతో కూడిన చిన్న గోడౌన్ ఉండేది. ఆ గోడౌన్ నుండి వెలువడే రసాయనిక కెమికల్స్ దుర్వాసనతో స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడిన దాఖలాలు లేకపోలేదు. కానీ దాన్ని ఇప్పుడు పెద్ద షెడ్డులతో నిర్మాణం చేపడుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం చర్యలు చేపట్టడం లేదు. ఇలాంటి రసాయనిక ప్లాస్టిక్ గోడౌన్లు శ్రీరామ కాలనీలో విచ్చలవిడిగా చేపట్టడంతో అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. ప్రజల ప్రాణాలు అంటే అధికారులకు లెక్కలేదా అని ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా ప్లాస్టిక్ గోడౌన్ల నిర్మాణాలు జనవాసాలకు దూరంగా నిర్మిస్తారు కానీ జల్ పల్లి మున్సిపాలిటీలో వాటికి విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతాయంటున్నారు. మరి వాటికి అనుమతులు ఉన్నాయా అని ఎవరైనా ప్రశ్నిస్తే దానికి అధికారుల వద్ద సమాధానం ఉండదు.వీటి పట్ల కాలనీ ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోయిందంటున్నారు. మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డులను కూల్చేసి, నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, కోరుతున్నారు స్థానికులు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23) : శ్రీ పెండ్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రజలు దైవచింతనను అలవర్చుకోవాలని అప్పుడే నైతిక విలువలు పెంపొందుతాయని అన్నారు.కొందుర్గు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటి చైర్మన్ కృష్ణయ్య,ఈఓ శ్రీనివాస్‌చారీ, కృష్ణారెడ్డి, వేణు, భరత్, మాదవరెడ్డి, బాల్‌రాజ్, నర్సింహలు, అమర్‌లింగం లు పాల్గోన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెద్దేముల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23)ః గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధ పడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దేముల్ మండలం బండపల్లి గ్రామానికి చెందిన ఎన్. వెంకటేష్ కు రూ.2 లక్షలు ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలకు అండగా ఉండి వారి ప్రాణాలు కాపాడటమే మా ప్రభుత్వ లక్ష్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, తాండూరు ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని తెలిపాడు. ఈ కార్యక్రమం లో కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి, జిల్లామాజీ పశు ఘణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాజీపూర్ నారాయణ్ రెడ్డి, నాయకులు కొమ్ము గోపాల్ రెడ్డి, డి. వై. నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలంలో ప్రజలకు మెరుగైన వైద్యం



## నారాయణ హృదయాలయ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ దేవి ప్రసాద్ శెట్టి



శంకరపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21) రాబోయే కాలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని బెంగళూరుకు చెందిన నారాయణ హృదయాలయ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ దేవి ప్రసాద్ శెట్టి అన్నారు. శంకర్పల్లి మండలం దొన్తాన్పల్లిలోని ఈక్ఫై యూనివర్సిటీ 14వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆధునిక కాలంలో వైద్యరంగంలో డిజిటల్ సేవల పాత్ర అనే అంశంపై ముఖ్యఅతిథిగా ఆయన ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు తన ప్రసంగాన్ని వినిపించారు. సాంకేతిక పరంగా వైద్యరంగంలో ఆధునిక పోకడలు సంభవిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. దీంతో వర్ద్యానికి అయ్యే అనవసర ఖర్చులు గణనీయంగా తగ్గుతున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుత కాలంలో ఆసుపత్రులను బీమా సంస్థలు నమ్మడం లేదని, ఆసుపత్రులే స్వయంగా వైద్య భీమా పథకాలను కల్పించుకోవాలని సూచించారు. బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రి రోగులకు ఉపయుక్తమైన బీమా పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు.ఈక్ఫయి ఉప కులాపతి మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ రంగరాజన్ ఆన్లైన్ ద్వారా ప్రసంగిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం గురుతర బాధ్యతగా మరిన్ని మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి డాక్టర్ ఎల్ ఎస్ గణేష్, కళాశాల సలహాదారుడు డాక్టర్ మహేందర్ రెడ్డి, చైర్ పర్సన్ శోభారాణి, యశస్వి, మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా బృందం

## ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా అధికారులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23) : ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు, చిన్న చెరువులను హైడ్రా బృందం ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో చెరువులు, కుంటలు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా మొదటి సారిగా రాజధానిని దాటి బయటకు విస్తరిస్తుంది. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు, చిన్న చెరువులలో ఆక్రమణకు గురై, ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని గుర్తించిన హైడ్రా... సోమవారం రోజున పెద్ద చెరువు, చిన్న చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలోని ఉప్పర్ గూడ, పోచారం, చర్ల పటేల్ గూడ కర్ణంగూడా పరిధిలో పర్యటించారు. హైడ్రా బృందం ఇబ్రహీంపట్నం రావడంతో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టిన నిర్మాణదారులలో గుబులు మొదలైంది. హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆక్రమణకు గురైన ప్రాంతంలో కట్టడాలను కూల్చుతారా..! లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ పర్యటనలో హైడ్రా అధికారులు, ఇబ్రహీంపట్నం ఇరిగేషన్ డిఈ ఉషారాణి, ఏఈ రాజ్యలక్ష్మి, ఏసీపి రాజు, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఆరు గ్యారంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500లకే వంటగ్యాస్ సిలిండర్ పొందే లబ్ధిదారులకు సోమవారం మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి ముఖ్య అతిథిగా హాజరై కొత్తూరు మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు వంట గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే అర్హులైన రైతులందరికి 2 లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేశామన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారానికి ఒడిగడుతున్నా వాటిని ప్రజలు విశ్వసించేస్థితిలో లేరని వీర్లపల్లి పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. యావత్తు తెలంగాణలో ఉన్న ఆడపడుచులందరి ఆశీస్సులతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన ఉద్ఘాటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని వీర్లపల్లి కొనియాడారు. పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేశారన్నారు. పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని, సిలిండర్ ధర రూ. 400 నుండి వెయ్యి రూపాయలకు పెంచిన ఘనత గత ప్రభుత్వానిదేనని వీర్లపల్లి విమర్శించారు. గతంతో పాటు ప్రస్తుతం కూడ మహిళలకు చేయూత అందించిన, అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, కౌన్సిలర్లు వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జయమ్మ జనార్ధన్ చారి, మాజీ సర్పంచ్ జగన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీర్లగూడ మహేష్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తుప్పర రమేష్, జగన్ గౌడ్, కడెంపల్లి బాబు గౌడ్, పాశం కృష్ణ, మున్సిపాలిటీ కార్యదర్శి జెనిగ శివ, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుని కొనసాగించాలి

### ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త




యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23): తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సమంజసం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకోవాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీర బొమ్మల శ్రీనివాస గుప్తా అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో యాచారం ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి, ఒక రాష్ట్రానికి చెందినవాడు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టులు కోరిక మేరకే స్వాతంత్ర సమరయోధుని పేరు మార్చడం ఆయన తప్పు పట్టారు.

# ఆమనగల్లు పి.ఎస్‌ను సందర్శించిన ఏసిపి రంగస్వామి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 23): ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌ను సోమ వారం షాద్‌నగర్ ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ రికార్డులను పరిశీలించి క్రైమ్‌రేట్ వివరాలను సి.ఐ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజలకు శాంతియుత జీవనం అందించడంలో ఎలాంటి అలసత్వానికి తావుండరాదని పలు సూచనలు చేశారు. ఏ.సి.పి వెంట ఏఎస్.ఐలు యాదయ్య, బాల్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్‌గౌడ్, కానిస్టేబుళ్ళు ఉన్నారు.

# రోడ్ల మరమ్మతుల కోసం నిధులు ఇవ్వండి

### - రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను కోరిన
### - మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 23): తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు యాచారం మండలంలోని రోడ్లన్నీ దెబ్బతిని గుంతల మయంగా మారాయి. కొన్ని గ్రామపంచాయతీలలో వాహనాలకు, ప్రజలకు రాకపోకలకు అంతరాయం జరిగిందని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు మరమ్మతుల కోసం నిధులు ఇవ్వాలని చైర్మన్ రామ్ రెడ్డిని కోరడం జరిగింది. చైర్మన్ స్పందించి వెంటనే ఆర్ అండ్ బి రోడ్ %జుజు%, మరియు %ణజు% అధికారులకు ఫోన్ చేసి మాట్లాడడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా దెబ్బతిన్న రోడ్లను మరమ్మల కోసం ఇష్టమేంట్ వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం, అభివృద్ధి కోసం కృషి పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో , బాసాని బుచ్చిరెడ్డి, సుదీర్ రెడ్డి, గిరమోని రవీందర్, గౌర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23) మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు రఘువీర్ రెడ్డి(చింటూ) చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్, మాజీ సర్పంచ్ నరసింహులు, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షల వెల్లువ



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ లో యాచారం ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కక్కునూరి అమృత సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కునూరి కేసరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో, శాల్వాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, ప్రభుత్వానికి వారధిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేకూరేలా కృషి చేయాలని యాచారం కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు.